RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 89 | పేజీలు : 4 | గురువారం 1 అక్టోబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



లక్షలాది యువత ఆకాంక్షలకు

ప్రతీక యూపీఎస్సీ

యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ

స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని

కెప్టెన్ స్మిట్ మచ్చార్‌కు సెల్యూట్

కెప్టెన్ స్మిట్ మచ్చార్‌పై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రశంసలు

ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలను కాపాడేందుకు ఆయన అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారు.



దుబాయ్:

దుబాయ్ విమాన కెప్టెన్ స్మిట్ మచ్చార్‌పై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రశంసలు కురిపించారు. ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలను కాపాడేందుకు ఆయన అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారని కొనియాడారు. దుబాయ్ విమాన ఘటన విషయమై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా.. 'ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా కెప్టెన్ స్మిట్ మచ్చార్ ధైర్యంగా నిలిచారని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఆయన ధైర్యం, త్యాగం, నిస్వార్థ సేవ ప్రశంసనీయమని అన్నారు. ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలను కాపాడేందుకు ఆయన అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. స్మిట్ మచ్చార్ దేశం గర్వించదగ్గ నిజమైన హీరో అని కొనియాడారు. అలాగే, కెప్టెన్ స్మిట్ మచ్చార్ త్వరగా కోలుకోవాలని వైఎస్ జగన్ ఆకాంక్షించారు.



లోకేశ్‌పై రాజ్‌దీప్ సర్దేశాయ్ ప్రశంసలు..

ఇతర నేతలు ఆదర్శంగా తీసుకోవాలని సూచన

కొచ్చిలో జరిగిన ఓ కార్యక్రమంలో లోకేశ్‌ను ఇంటర్వ్యూ చేసిన రాజ్‌దీప్

స్క్రిప్ట్ లేకుండా కఠిన ప్రశ్నలకు సూటిగా బదులిచ్చారని కొనియాడిన వైనం

చాలా స్పష్టంగా సమాధానాలు ఇచ్చారని ప్రశంస

గొడ్డలిపార్టీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటోంది

- రిజర్వేషన్ల విషయంలో బీసీలకు ఇబ్బంది లేకుండా.. సుప్రీంకోర్టుకు వెళ్తున్నట్లు
- ఎన్టీఆర్ కాలం నుంచి బీసీలకు అండగా ఉండి.. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేశాం
- గొడ్డలి పార్టీ.. బీసీ రిజర్వేషన్లు కత్తిరించి 24శాతానికి తగ్గించింది
- తాజాగా మళ్లీ 34 శాతానికి రిజర్వేషన్లు పెంచినా.. గొడ్డలి పార్టీ దీనిపై కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లు అడ్డుకుంది



రేపల్లె:

బీసీ రిజర్వేషన్ల అంశంలో హైకోర్టు తీర్పుపై సీఎం చంద్రబాబు స్పందించారు. రిజర్వేషన్ల విషయంలో బీసీలకు ఇబ్బంది లేకుండా.. సుప్రీంకోర్టుకు వెళ్తున్నట్లు బాపట్ల జిల్లా రేపల్లె ప్రజావేదిక సభలో ప్రకటించారు. ఎన్టీఆర్ కాలం నుంచి బీసీలకు అండగా ఉండి.. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేశామని గుర్తు చేశారు. గొడ్డలి పార్టీ.. బీసీ రిజర్వేషన్లు కత్తిరించి 24శాతానికి తగ్గించిందని ఆరోపించారు. తాజాగా మళ్లీ 34 శాతానికి రిజర్వేషన్లు పెంచినా.. గొడ్డలి పార్టీ దీనిపై కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లు అడ్డుకుందని విమర్శించారు. దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క టీచర్ ఉద్యోగమూ ఇవ్వని వారు డీఎస్సీపై విమర్శలు చేస్తున్నారని.. డీఎస్సీపై 300 కేసులు వేసి అడ్డుకోవాలని చూశారని దుయ్యబట్టారు. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల విషయంలో కూడా ఇదే విధంగా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.



భూమికి పెరుగుతున్న ముప్పు..

- 9 వ్యవస్థల్లో ఇప్పటికే ఏడు కీలక పరిమితులు దాటేశాయి!
- ప్రమాదకర స్థాయికి వాతావరణ మార్పులు
- జీవ వైవిధ్యానికి పెరుగుతున్న ముప్పు
- పరిమితి దాటిన సముద్రాల ఆమ్లీకరణ
- అమెజాన్ అడవులపై పెరుగుతున్న ఒత్తిడి
- చర్యలకు ఇంకా అవకాశం ఉందన్న శాస్త్రవేత్తలు

అప్పటివరకు ఖైరతాబాద్ ఉపఎన్నిక

నోటిఫికేషన్ ఇవ్వం

దానం నాగేందర్ అనర్హతకు గురికావడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే

ఎన్నికల పిటిషన్‌పై తుది తీర్పు వచ్చే వరకు ఖైరతాబాద్ స్థానానికి ఉపఎన్నిక నిర్వహణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లబోం



హైదరాబాద్

ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉపఎన్నిక నోటిఫికేషన్‌ను ఇప్పట్లో జారీ చేయబోమని తెలంగాణ హైకోర్టుకు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. కాంగ్రెస్ నేత పి.విజయారెడ్డి దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్‌పై తుది నిర్ణయం వెలువడే వరకు నోటిఫికేషన్ ఇవ్వబోమని ఈసీ స్పష్టం చేసింది. దానం నాగేందర్ అనర్హతకు గురికావడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. తన ఎన్నికల పిటిషన్‌పై విచారణ పూర్తయ్యే వరకు ఉపఎన్నిక నోటిఫికేషన్ జారీ చేయకుండా ఈసీకి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ విజయారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌కు సమాధానంగా ఈసీ తన వైఖరిని కోర్టుకు వెల్లడించింది. ఎన్నికల పిటిషన్‌పై తుది తీర్పు వచ్చే వరకు ఖైరతాబాద్ స్థానానికి ఉపఎన్నిక నిర్వహణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లబోమని తెలిపింది. కాగా, 2024 అసెంబ్లీ ఎన్నికల్లో - మిగతా3లో

ఓటమి భయంతోనే కాంగ్రెస్ ఈసీపై దాడి

- బీఆర్ఎస్‌తో పొత్తు, ఖైరతాబాద్‌లో బీజేపీ పోటీపై కిషన్ రెడ్డి ఏమన్నారంటే?
- బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు పెట్టుకోబోదని స్పష్టం చేసిన కిషన్ రెడ్డి
- హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- కాంగ్రెస్ దొంగ ఓట్లను చేర్పించే ప్రయత్నం చేస్తోందని విమర్శ

హైదరాబాద్

ఖైరతాబాద్ లో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ నాయకుడు జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ పొత్తుపై జరుగుతున్న ఊహాగానాలకు ఆయన తెరదించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యామని, అయితే ఈసారి బీజేపీ రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలోని ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు కేటాయింపులపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హామీ ఇచ్చారు. అయితే, సింగరేణి - మిగతా3లో

తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి.. లేదంటే హైదరాబాద్ తగలబడిపోతుంది

హిమాయత్‌నగర్‌లో 20 వేల ఓట్లు తొలగించారని ఆరోపణ

బీజేపీతో ఈసీ కుమ్మక్కైందంటూ దానం విమర్శలు

తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని డిమాండ్.. ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక



మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?

సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్!

రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ సవాల్

రెండు కుటుంబాల ఆస్తులపై విచారణకు డిమాండ్

సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరిన కేటీఆర్

తప్పు తేలితే శిక్షకు సిద్ధమన్న కేటీఆర్

ప్రభుత్వ హామీలపై పోరాటం కొనసాగిస్తామన్న కేటీఆర్



గురువారం 1 అక్టోబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పట్టణ పెన్షన్ల పంపిణీలో... నిమ్మల శ్రీధర్

గోరంట్ల అక్టోబర్ 1 సీమ వార్త సాయంత్రం.



పెన్షన్ల పంపిణీలో భాగంగా గురువారం ఉదయం మండల ఎంపీడీవో కమల బాయితో కలిసి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నిత్యశ్రీ జ్యువెలరీ షాప్ యజమాని నిమ్మల శ్రీధర్ చేతుల మీదుగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పింఛన్లను అర్హులకు అందిస్తూ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సహాయ సహకారాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు రమేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



60 ఏళ్ల కళ.... సవితతోనే సాధ్యమైంది..!!

.....గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం

....రూ.2.24 కోట్లతో రహదారి, సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి సవిత

.... పరిగి మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి సవితమ్మ.



పరిగి అక్టోబర్ 1 సీమ వార్త సాయంత్రం.

పెనుకొండ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడమే లక్ష్యంగా రహదారి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడంతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు.పరిగి మండలం మోద పంచాయతీ పరిధిలోని ఆనందపాళ్యం గ్రామంలో నిర్వహించిన- మిగతా3లో





చావుకు పరిహారం ఇవ్వలేదని.... రాజారెడ్డి పై దాడి..!!

వైసీపీ నేత రాజారెడ్డి పై దాడి కేసులో ఐదుగురు అరెస్టు, ఇద్దరు పరార్.

రెండు వాహనాలు సీజ్, నిందితులకు రిమాండ్.

వివరాలు వెల్లడించిన గోరంట్ల సీఐ బోయ శేఖర్.

7 మంది నిందితులపై రౌడీ షీట్లు ఓపెన్.

నిందితులు కోర్టులో లొంగిపోయేందుకు వెళుతుండగా... కొండాపురం వద్ద అదుపులోకి తీసుకున్న గోరంట్ల పోలీసులు.



గోరంట్ల అక్టోబర్ 1 సీమ వార్త సాయంత్రం.

సరదా కోసం మా అన్న ను గోవాకు తీసుకెళ్లి తిరిగి వస్తుండగా మా అన్న చనిపోయాడని అందుకు కారణం తీసుకెళ్లిన నువ్వే కారణమని అందుకుగాను పరిహారంగా కొంత డబ్బు చెల్లించాలని లేనిపక్షంలో నిన్ను హత మారుస్తామని బెదిరించి మరీ హత్యాయత్నానికి పాల్పడ్డారు నిందితులు. ఇలాంటి సంఘటన గోరంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 27న చోటుచేసుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన గోరంట్ల మాజీ ఉపసర్పంచ్ రాజారెడ్డి పై ఈ గత నెల 27న జరిగిన హత్యాయత్నం కేసులో గురువారం గోరంట్ల పోలీసులు ఐదు మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనలో గోరంట్ల మండలానికి చెందిన లక్ష్మీపతి, మధుసూదన్, పవన్ కళ్యాణ్, మహేంద్ర, కమలాకర్ లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు వాహనాలను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. గోరంట్ల సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. ఈ ఏడాది ఆగస్టు 9న వైసీపీ నేత రాజారెడ్డి అదే పార్టీకి చెందిన సాయి కృష్ణ , బాబా ఫక్రుద్దీన్ అనే వ్యక్తులు గోవాకు వెళ్లి తిరిగి వస్తుండగా అదే నెల 11వ తేదీన కర్ణాటక రాష్ట్రంలోని హవేరి గ్రామ సమీపంలో వారు ప్రయాణిస్తున్న వాహనం - మిగతా3లో

పులేరు సరస్వతి పీఠానికి... సవితమ్మ వ్యక్తే సరైనోడు

.... హై డ్రామా మధ్య పులేరు హైస్కూల్ కమిటీ ఎన్నికలు ఏకపక్షం.

.... ఆ ముగ్గురి కీ రోల్ తో దక్కిన చైర్మన్ పదవి.

పులేరు హై స్కూల్ కమిటీ....చైర్మన్ గా అవకు శ్రీనివాసులు, వైస్ చైర్మన్ గా గంగ రత్న.

.... ఎలక్షన్ చిన్నది... బలబలాలు పెద్దవి, గెలిచింది శీను నే.

గోరంట్ల అక్టోబర్ 1 సీమ వార్త సాయంత్రం.



పులేరు సరస్వతి పీఠానికి సరైనోడు మంత్రి సవితమ్మ వ్యక్తే నని భావించిన హై స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు అత్యధిక మెజారిటీ చూపిస్తూ ఎన్నికను ఏకపక్షం చేస్తూ మంత్రి సవితమ్మ పక్షాన నిలబడ్డ అవకు శ్రీనివాసులను గెలిపించిన సంఘటన చోటుచేసుకుంది. అయితే శ్రీనివాసులు విజయం వెనుక ఆ ముగ్గురు టిడిపి నేతల వ్యూహాత్మక ప్రణాళిక విజయానికి బాటలు వేసిందని చెప్పవచ్చు. పులేరు హైస్కూల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, టిడిపి జిల్లా కార్యదర్శి నరేష్, స్థానిక టిడిపి మండల నాయకులు మఠం శ్రీనివాసులు పరోక్ష పాత్ర పోషిస్తూ మఠం శ్రీనివాసులు ప్రతిపాదించిన అవకు శ్రీనివాసులు విజయం సాధించడంలో ఆ ముగ్గురు బాలకృష్ణ చౌదరి, నరేష్, మఠం శ్రీనివాసులు నేతలు కీలకపాత్ర పోషించారు. అయితే అవకు శ్రీనివాసులు కు పోటీగా ఇదివరకు అదే హైస్కూల్ కు చైర్మన్ గా పనిచేసిన జైపాల్ మరో మారు పోటీకి సిద్ధమయ్యారు. అవకు శ్రీనివాసులకు మంత్రి అనుచరులు అండదండగా నిలువగా జైపాల్ కు మరో బలమైన నేత పరోక్ష పాత్ర పోషించి బలపరిచినట్లు విశ్వసనీయ సమాచారం.గత రెండు రోజుల మండల వ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు స్కూల్ కమిటీ ఎన్నికలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మండల వ్యాప్తంగా నిర్వహించిన ఎన్నికల సందర్భంలో పులేరు మాత్రం వాయిదా పడింది. ప్రధానంగా ప్రధాన ఎన్నికల తరహాలో ఓ అభ్యర్థి ఏకంగా ఓటు హక్కు కలిగిన వారికి పెద్ద ఎత్తున డబ్బు పంపిణీ చేసిన సంఘటన చోటుచేసుకుందని స్థానికులు చర్చించు కుంటున్నారు.ఈ నేపథ్యంలో మొన్న జరిగిన ఎన్నికల ప్రక్రియలో హై టెన్షన్ - మిగతా3లో

సీమ వార్త సాయంకాలం
గురువారం 1
అక్టోబర్ 2026

నేడు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పాల్గొనే కార్యక్రమాల వివరాలు



మడకశిర అక్టోబర్ 1 సీమ వార్త సాయంకాలం శాసనసభ్యులు, టి.టి.డి బోర్డు సభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు మాజీ శాసన మండలి సభ్యులు, రాష్ట్ర టి.డి.పి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి 02-10-2026 వ తేదీ శుక్రవారం నాడు పాల్గొననున్న కార్యక్రమాల వివరాలను ఆగలి మాజీ జెడ్పిటిసి ఉమేష్ తెలిపారు.

పల్లె పండుగ 3.0 లో భాగంగా నియోజకవర్గ పరిధిలోని అమరాపురం మండలం, పులికుంట గ్రామానికి ఎన్నో దశాబ్దాల నిరీక్షణ తర్వాత, ప్రజల కోరిక మేరకు మన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం 2 కోట్ల 40 లక్షలు రూపాయలతో బి టి రోడ్డు మంజూరు చేసిన శుభ సందర్భంగా శుక్రవారం ఉదయం 11.00 గంటలకు "భూమి పూజ" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది . అనంతరం నియోజకవర్గ పరిధిలోని రోళ్ల మండలం హనుమంతనపల్లి గ్రామానికి కూడా దశాబ్దాల నిరీక్షణ తర్వాత ప్రభుత్వం నుండీ రూ70 లక్షలతో సిసి రోడ్డును మంజూరు చేయించిన శుభ సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం 2.00 గంటలకు "భూమిపూజ" నిర్వహించడం జరుగుతుంది. కావున టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

పుట్టపర్తిలో జరిగిన సమ్మెకు బయలుదేరిన వీఆర్ఏలు



మడకశిర అక్టోబర్ 1 సీమ వార్త సాయంకాలం గత 15 రోజులుగా తమ సమస్యల పరిష్కారం వీఆర్ఏలు సమ్మె కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అయితే ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో చలో కలెక్టరేట్ పేరుతో కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం ధర్నా చేపట్టడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాలు మడకశిర, రొల్ల, ఆగలి, అమరాపురం, గుడిబండ మండలాల నుండి వీఆర్ఏలు భారీగా ధర్నాకు తరలి వెళ్లారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాకు నియోజకవర్గం నుండి భారీగా వీఆర్ఏలు తరలి వెళ్లారు.

హనుమంతునపల్లి రోడ్డుకు మహర్దశ రూ 70 లక్షల నిధులు మంజూరు



మడకశిర అక్టోబర్ 1 సీమ వార్త సాయంకాలం నియోజకవర్గ పరిధిలోని రోళ్ల మండలం హనుమంతనపల్లి గ్రామం ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరపడుతూ ప్రజల కోరిక మేరకు పల్లె పండుగ కార్యక్రమంలో ఈ గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి 70 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందని కన్వీనర్ జీకే ఈరన్న తెలిపారు. శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి శుక్రవారం 2-10-2026 తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించుచున్న సందర్భంగా మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు మరియు హెచ్ఎం పల్లి గ్రామస్తులు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై విజయవంతం చెయ్యాలని కన్వీనర్ ఈరన్న తెలిపారు.

పావగడలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం.



పావగడ అక్టోబర్ 01 సీమ వార్త సాయంత్రం. పావగడ: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అక్టోబర్ 1న ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి పరిపాలనా వైద్యాధికారి డాక్టర్ గణేష్ బాబు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. 60 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పోషకాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సురేష్, ఎన్‌సీడీ సిబ్బంది చంద్రకళ, ఎం.డి. ఖాసిం, ఓంకార్, లలితమ్మ, గొల్లాలప్ప, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి... తొట్ల 10 వేల సాయం.

జనసేవలో జనం మెప్పు పొందుతున్న... జనసేన నేత తోట్ల గంగాధర్.



పుట్టపర్తి అక్టోబర్ 1 సిమ వార్త సాయంత్రం. పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి మండలం కొట్లపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి 10,000 రూపాయలను నిర్వాహకులకు అందజేసిన జనసేన పార్టీ నాయకులు తొట్ల గంగాధర్. అనంతరం నిర్మిస్తున్న గుడిని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామాంజ నేయులు, ఆకు తోట వెంకటేష్, గందోడి ఆదినారాయణ, రామ సుబ్బారెడ్డి, పవన్ కుమార్, దాసరి గోవిందప్ప, దాసరి వెంకటాద్రి, కురాకుల రంగనాథం, సుద్దాల రామాంజనేయులు, ఈడిగ శంకర్, గందోడి కిషోర్, కురాకుల రాజు, వెంకటేష్ నాయక్, మురళి, రామంజి, =ఖజ మారుతి, గందోడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన వంటకాలతోనే... ఒంటికి భౌతికహారం.

....వడిగేపల్లి లో అంగన్వాడి ఉత్సవం మరియు పౌష్టికాహార మాసోత్సవాలు.

సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు.





గోరంట్ల అక్టోబర్ 1 సిమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలం లోని వడిగేపల్లి గ్రామంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో అంగన్వాడి ఉత్సవం మరియు పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషాద్రి, పంచాయతీ కార్యదర్శి నాగార్జున రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహమూర్తి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆదినారాయణ, సింగల్ విండో అధ్యక్షుడు సాలెప్ప, డీలర్ చంద్రప్ప, స్కూల్ చైర్మన్ ఆదినారాయణ కూటమి నాయకులు రామ్మూర్తి, గోవింద రెడ్డి రొద్దమ్మ,రమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు అందించే వివిధ సేవలను వివరించారు. చిన్నారుల ఎదుగుదల, ఆరోగ్య పరిరక్షణ, పూర్వ ప్రాథమిక విద్య, పౌష్టికాహారం పంపిణీ, ఆరోగ్య అవగాహన వంటి సేవలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్నాయని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు చిన్న వయస్సు నుంచే సమతుల్య ఆహారం అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రోటీన్ శరీర నిర్మాణానికి, కండరాల అభివృద్ధికి, కణజాలాల మరమ్మతుకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. పప్పులు, శనగలు, పెసలు, మినుములు, పాలు, పెరుగు, వేరుశనగ వంటి స్థానికంగా లభించే ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు.కూటమి నాయకులు మాట్లాడుతూ మన పూర్వీకులు ఉపయోగించిన సంప్రదాయ ఆహారపు అలవాట్లు, ప్రాచీన వంటకాల ప్రాధాన్యతను వివరించారు. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి చిరుధాన్యాలతో తయారు చేసే వంటకాలు, పప్పులు, ఆకుకూరలతో కూడిన ఆహారం ఆరోగ్యానికి ఉపయోగకరమని తెలిపారు. ఆధునిక ఆహారపు అలవాట్లతో పాటు మన సంప్రదాయ ఆహార పదార్థాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారులకు సేవలందిస్తున్న అంగన్వాడీ సిబ్బంది కృషిని గుర్తిస్తూ కార్యక్రమంలో ప్రత్యేకంగా సన్మానించారు. అంగన్వాడీ కార్యకర్తలు భాగ్యమ్మ, నిర్మల, సుధాబాయి, త్రివేణి, అనసూయ, శకుంతల, ప్రమీల, అంగన్వాడీ సహాయకులు జ్యోతి, శ్యామల, ఆశా కార్యకర్త సరస్వతిని కూటమి నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందిస్తూ, పిల్లల ఆరోగ్యం, మహిళల సంక్షేమం, పోషకాహార అవగాహన పెంపొందించడంలో వారి పాత్ర ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు.పోషకాహారంపై ప్రతి కుటుంబంలో అవగాహన పెంపొందించడం, అంగన్వాడీ కేంద్రాల సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం, స్థానిక ఆహార పదార్థాలతో ఆరోగ్యకరమైన వంటకాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, ఆశా కార్యకర్త, గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భూమికి పెరుగుతున్న ముప్పు..

భూమి మనుషుల నివాసానికి అనుకూలంగా ఉండే సురక్షిత పరిమితులను వేగంగా దాటుతోంది. భూమిని నిలకడగా ఉంచే 9 కీలక వ్యవస్థల్లో ఏకంగా 7 వ్యవస్థలు ఇప్పటికే ప్రమాదకర స్థాయిని దాటినట్లు తాజా శాస్త్రీయ అధ్యయనం వెల్లడించింది. 60 మందికి పైగా శాస్త్రవేత్తలు నిర్వహించిన 2026 ప్లానెటరీ హెల్త్ చెక్‌లో ఈ విషయాలు వెల్లడయ్యాయి.
వాతావరణ మార్పులు, జీవ వైవిధ్యానికి నష్టం, భూ వినియోగంలో మార్పులు, మంచినీటి వ్యవస్థల్లో మార్పులు, నైట్రోజన్-ఫాస్ఫరస్ వంటి రసాయన చక్రాల్లో అసమతుల్యత, ప్లాస్టిక్-సింథటిక్ రసాయనాల కాలుష్యం, సముద్రాల ఆమ్లీకరణ.. ఈ ఏడు అంశాల్లో భూమి సురక్షిత పరిమితులను దాటింది. గత అంచనాలతో పోలిస్తే సముద్రాల ఆమ్లీకరణ కూడా తొలిసారి ఈ జాబితాలో చేరింది. మిగిలిన రెండు వ్యవస్థల్లో స్ట్రాటోస్ఫియరిక్ ఓజోన్ పొర పరిస్థితి మెరుగుపడినట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే వాతావరణంలో ఉండే సూక్ష్మ కాలుష్య కణాలు కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ తీవ్ర సమస్యగా ఉన్నాయి. 2009లో శాస్త్రవేత్తలు 'ప్లానెటరీ బౌండరీస్' విధానాన్ని రూపొందించారు. మానవాళి సురక్షితంగా జీవించగలిగే భూమి పరిమితులను గుర్తించడం దీని ఉద్దేశం. ఈ పరిమితులను దాటడం అంటే వెంటనే విపత్తు వస్తుందని కాదు. కానీ, తిరిగి వాటిని పునరుద్ధరించడం కష్టంగా మారి దీర్ఘకాలంలో ముప్పుగా మారుతుందని అర్థం. అమెజాన్ అడవుల పరిస్థితిపైనా శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. భారీగా కార్బన్‌ను నిల్వ చేసే ఈ అడవులపై ఒత్తిడి పెరుగుతుండటంతో భవిష్యత్తులో కీలక మార్పులు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. దాని ప్రభావం వాతావరణ స్థిరత్వం, ఆహారం, నీటి భద్రతపై పడొచ్చని పేర్కొన్నారు. అయితే పరిస్థితి పూర్తిగా చేయి దాటిపోలేదని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను వేగంగా తగ్గించడం, అడవులు, సముద్రాలు, మంచినీటి వ్యవస్థలను రక్షించడం ద్వారా భూమిని మళ్లీ సురక్షిత పరిమితులకు దగ్గర చేయవచ్చని నివేదిక తెలిపింది.

మా ఆస్తులు.. మీ ఆస్తులు..

విచారణకు సిద్ధమా?

తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సవాల్ విసిరారు. తమ కుటుంబ ఆస్తులతో పాటు రేవంత్‌రెడ్డి కుటుంబ ఆస్తులపైనా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఈ విచారణలో తమ తప్పు తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్ల పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి తమ కుటుంబ ఆస్తులపై చేసిన ఆరోపణలకు కేటీఆర్ స్పందించారు. వ్యాపారం చేయడం తప్పా? అని ప్రశ్నించారు. తాను 2006లో హోటల్ వ్యాపారం ప్రారంభించానని చెప్పారు. ప్రస్తుతం మూడు హోటళ్లు ఉన్నాయని తెలిపారు. తన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లలో వెల్లడించానని పేర్కొన్నారు. సిరిసిల్లలో చేనేత కార్మికుల సమస్యలను సీఎం పట్టించుకోలేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న 35 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల పరిహారం ప్రకటిస్తారని ఆశించామని చెప్పారు. అయితే సీఎం తన పర్యటనలో రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తున్నందుకే తమ కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇలాంటి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ఇక హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

పులేరు సరస్వతి పీఠానికి... సవితమ్మ వ్యక్తే సరైనోడు.





-మొదటిపేజీ తరువాయి

నెలకొని ఆఖరికి ఎన్నిక వాయిదా పడిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో గురువారం హై స్కూల్ హెడ్మాస్టర్ గోపాల్, డిప్యూటీ డిఐఈ ఓ జాన్ రెడ్డప్ప ఆధ్వర్యంలో హైస్కూల్లో ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల సందర్భంగా హైస్కూల్లోనే 23 మంది ఓటు హక్కుదారులు ఉండగా అందులో దాదాపు 146 మంది హాజరైనట్లు తెలుస్తోంది.ఇందు లో భాగంగా చైర్మన్ పదవి కోసం బరిలో దిగిన అవకు శ్రీనివాసులు కు 102 ఓట్లు రాగా ప్రత్యర్థి జై పాల్ కు 42 ఓట్లు పట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. దీంతో చైర్మన్ గా అవకు శ్రీనివాసులు గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు. అలాగే వైస్ చైర్మన్ గా గంగ రత్న ఎన్నికైనట్లు తెలిపారు. రెండు రోజులుగా ఉత్కంఠ రేపిన పులిరా హై స్కూల్ చైర్మన్ పదవి ఎట్టకేలకు మంత్రి సవితమ్మ అనుచరుడు శ్రీనివాసులు దక్కించుకున్నారు.

ఈ నేపథ్యంలో తెలంగాణ గెలుపొందిన శ్రీనివాసులు, గంగ రత్నమ్మ లను పులేర్ వాసులు ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం స్థానిక ఎన్నికల్లో కీలక పాత్ర పోషించిన మఠం శ్రీనివాసులు లను సన్మానించి వారి ఇంటి వద్ద వరకు ర్యాలీ గా వెళ్లిన సంఘటన చోటుచేసుకుంది.

మా పార్టీలో గ్రూపుల ప్రభావం లేదని మేమంతా ఒకటేనని చిన్నపాటి మనస్పర్థలు ఉన్న అవి ఎన్నికల పైన ప్రభావం చూపవని అందుకు నిదర్శనమే పులేరు ఫలితమని టిడిపి నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మారెడ్డిపల్లి నరసింహులు, బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకటరమణ యాదవ్, చంద్రారెడ్డి, జనార్దన్ రెడ్డి, రంగప్ప లతోపాటు బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, టిడిపి మండల నాయకులు నాగే నాయక్, సింగిల్ విండో అధ్యక్షులు బెళ్ళాల చెరువు చంద్ర, జయరాం, పసుపులేటి శ్రీనివాసులు, అజంతుల్లా, జనసేన అనిల్, రామప్ప కిష్టప్ప శివకుమార్, వెంకట రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చావుకు పరిహారం ఇవ్వలేదని....రాజారెడ్డి పై దాడి..!!



-మొదటిపేజీ తరువాయి

యాక్సిడెంట్ కు గురై అందులోని శంకర్ చనిపోయాడని తెలిపారు.మృతి చెందిన శంకర్ తమ్ముడు శ్రీనివాసులు తన అన్న శ్రీనివాసులు చనిపోవడానికి రాజారెడ్డి కారణమని, చంపి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారని భావించి, రాజారెడ్డితో తరచూ గొడవ పడుతూ తన అన్న మరణానికి కారణం కాబట్టి నష్టపరిహారం ఇవ్వాలని బెదిరిస్తూ డబ్బులు ఇవ్వకపోతే చంపుతామని కక్ష కట్టి గత నెల 26న మృతుని సోదరుడు శ్రీనివాసులు ఇంట్లో బాలకృష్ణ, మధుసూదన్, మహేంద్ర, పవన్ కళ్యాణ్, వడ్డే కమలాకర్, ఓబులప్ప లు పథకం పని మరుసటి రోజు 27న ఆదివారం రాజారెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్నాడని భావించి ఒక్కసారిగా ఆయన పై హత్యాయత్నం చేసినట్లు తెలిపారు. దాడి చేసిన అనంతరం నిందితులు మదనపల్లి ప్రాంతానికి పరారయ్యారని తిరిగి కోర్టులో లొంగిపోయేందుకు గోరంట్ల మండల మీదుగా పెనుగొండకు వెళుతుండగా మండలంలోని కొండాపురం గ్రామ సమీపంలో నిందితులను వారు ప్రయాణిస్తున్న వాహనాలను స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. ఇందులోని ముద్దాయిలపై రౌడీ షీట్లు ఓపెన్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేసులోని శ్రీనివాసులు, ఓబుల పలు పరారీలో ఉన్నట్లు తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను రిమాండ్ నిమిత్తం పెనుగొండ కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నిర్మల, ఏఎస్ఐ నాగభూషణ, షేక్షావలి, కానిస్టేబుల్ శివయ్య, లక్ష్మీనారాయణ, రామా నాయక్, రవి, విజయ్, నారాయణ స్వామి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

60 ఏళ్ల కళ.... సవితతోనే సాధ్యమైంది..!!

-మొదటిపేజీ తరువాయి

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. అనంతరం మోద గ్రామం నుంచి ఆనందపాళ్యం గ్రామం వరకు రూ.75 లక్షల నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అదేవిధంగా పరిగి మండలం మోద పంచాయతీ పరిధిలోని పుట్టగూర్లపల్లి గ్రామంలో రూ.49 లక్షల నిధులతో పూర్తి చేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా రహదారి సమస్యతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తుల కల నెరవేరడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. శాసనకోట నుంచి బాలిరెడ్డిపల్లి గ్రామం వరకు రూ.1 కోటి నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. అనంతరం శాసనకోట గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణను ప్రోత్సహించేందుకు సబ్సిడీ ద్వారా అందిస్తున్న పశువుల దాణా పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే పశుపోషకులకు ఉపయోగపడే సబ్సిడీ గడ్డి కత్తిరించే యంత్రాలను ప్రారంభించారు. రైతులు, పశుపోషకులకు ప్రభుత్వ పథకాలను చేరువ చేసి వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.ఆనందపాళ్యం గ్రామంలో ఎస్సీ వర్గాలకు చెందిన లబ్ధిదారులకు సబ్సిడీపై మంజూరైన రెండు ఐస్‌క్రీమ్ బైక్‌లను కూడా మంత్రి సవిత ప్రారంభించారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇటువంటి పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ, ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

60 ఏళ్ల రోడ్డు కల నెరవేరింది

తమ గ్రామానికి దశాబ్దాలుగా రోడ్డు సౌకర్యం కోసం ఎదురుచూస్తున్నామని, ఇప్పటివరకు ఎంతోమంది నాయకులు వచ్చినా తమ సమస్య పరిష్కారం కాలేదని ఆనందపాళ్యం గ్రామస్తులు తెలిపారు. మంత్రి సవిత చొరవతో రహదారి నిర్మాణ పనులకు భూమిపూజ జరగడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. "మా గ్రామానికి ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు సమస్య ఉంది. ఎంతోమంది ఎమ్మెల్యేలు, మంత్రులు వచ్చారు. కానీ మా సమస్యను ఎవరూ పరిష్కరించలేదు. మంత్రి సవితమ్మ చొరవతో మా 60 ఏళ్ల రోడ్డు కల నెరవేరుతోంది" అని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన రహదారులు, మౌలిక వసతుల కల్పనతో పాటు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. ఎదీ-+=ూవీ + పథకం ద్వారా చేపడుతున్న రహదారి అభివృద్ధి పనులతో గ్రామాల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

గురువారం 1
అక్టోబర్ 2026

సాయంకాలం కథనానికి స్పందన - ప్రభుత్వ భూమి ఆక్రమణపై పోలీసులకు ఫిర్యాదు చేసిన తహసీల్దార్

తాడిపత్రి, అక్టోబర్ 1 సాయంత్రం:



బోగసముద్రం ప్రభుత్వ వంక పోరంబోకు భూమి ఆక్రమణపై 'సాయంకాలం' దినపత్రికలో 'వంకను సైతం వదలని వైనం!' శీర్షికన ప్రచురితమైన కథనానికి రెవెన్యూ యంత్రాంగం స్పందించింది. ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ తాడిపత్రి తహసీల్దార్ పి. రవిచంద్ర తాడిపత్రి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బోగసముద్రం సర్వే నెం. 381 లోని 1.55 ఎకరాల ప్రభుత్వ +ణ బంజరు భూమిలో వంక ఉన్నట్లు విలేజ్ మ్యాప్ లో నమోదై ఉందని, ఈ భూమిని ఎవరికీ అసైన్ చేయలేదని తహసీల్దార్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు జెసిబిలతో వంకను పూడ్చి ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని తెలిపారు. దీనిపై స్పందిస్తూ... పైన పేర్కొన్న నేపథ్యంలో, సదరు ప్రభుత్వ భూమిలోకి ప్రవేశించకుండా, ఎలాంటి ఆక్రమణలకు పాల్పడకుండా మరియు ఆ భూమిలో ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండా నియమాల ప్రకారం అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము అని తహసీల్దార్ తన లేఖలో పోలీసులను కోరారు.

చింతవనంగా మార్చాలి – గ్రామస్తుల డిమాండ్:

ఆక్రమణకు గురవుతున్న ఈ ప్రభుత్వ స్థలంలో చింత చెట్లు నాటి చింతవనంగా అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. చింతవనం నుంచి వచ్చే ఆదాయాన్ని గ్రామ అభివృద్ధి పనుల కోసం ఉపయోగిస్తే బాగుంటుందని, అలాగే వంకలో చెట్లు ఉండడం వల్ల వరద ముప్పు కూడా తగ్గుతుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వ భూమికి వెంటనే హద్దురాళ్లు వేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

నేడు పుల్లికుంట రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం

విచ్చేయుచున్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ



అమరాపురం అక్టోబర్ 1 సీమవార్త అమరాపురం మండలంలో పల్లె పండుగ 3.0 భాగంగా పుల్లికుంట గ్రామానికి అమరాపురం నుండి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి శుక్రవారం ఉదయం 11 గంటలకు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు విచ్చేస్తున్నట్లు పుల్లికుంట టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి నాగరాజ్ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మద్దనకుంట రఘు తెలిపారు.ఎన్నో దశాబ్దాల కలను ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్సీలు ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం బీటీ రోడ్డు మంజూరు చేయించారు. పుల్లికుంటరోడ్డు నిర్మాణమునకు 2 కోట్ల 40 లక్షల నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. కావున మండల తెలుగుదేశం పార్టీ నాయకులు , కూటమి నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు సీనియర్ లీడర్లు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

సర్కార్ బడికి ఆరు కిలోమీటర్లు కాలి నడకతో వెళుతున్న విద్యార్థులు....

ఆపేసిన ఆర్ టీ సీ బస్ లు.....

విద్యార్థులు నడిచి వెళ్లలేక బరువుగా మారిన చదువులు....

ఆర్టీసీ స్పందించక పోతే సర్కార్ బడికి తాలాలే....

ఈ సమస్య స్పందించాలని మంత్రి ని కోరిన విద్యార్థులకు....





రొద్దం అక్టోబర్ 01(సీమవార్త సాయంకాలం) మండలం లోని పెద్దమంతూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ కి కలిపి, శేషాపురం, చిన్నమంతూరు, తిమ్మాపురం, లక్సానిపల్లి, గ్రామాల నుండి దాధాపు గా వంద నుండి వంద యాబయ్ మంది విద్యార్థులు రోజు కలిపి, రొద్దం బస్ కీ ఉదయం,సాయంత్రం ప్రయానిస్తుంటారు. కానీ మూడు రోజుల నుండి కలిపి, రొద్దం సర్వీసు బస్ లు ఆర్ టీ సీ అధికారులు ఆపేయడముతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదురకొంటున్నారు.ఈ విధంగా ప్రతి రోజు రాను, పోను దాధాపు తొమ్మిది కిలోమీటర్లు వస్తుంది నడిచి వెళ్ళడము కష్టంగా ఉంటుంది అని మాతల్లితండ్రులు నడిచిపోవడానికి ఇష్టపడరు అని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి మన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ స్పందించి హిందూపురము నుండి కలిపి మీదుగా రొద్దం కు యధా విధిగా బస్ లు నడపాలని విద్యార్థులు కోరుతున్నారు. ఇక్కడ పీ. రొప్పాలా దగ్గర రోడ్డు పని జరుగు తున్నందున ఆ బస్ లు ఆపేశారని అయితే హిందూపురం నుండీ నల్లూరు కీ సంబంధించిన బస్ యధావిధిగా తిరుగు తున్నదని విద్యార్థులు తెలిపారు. అలాగే కియో బస్ లు, లారీలు, టెంపోలు, ఇతర వాహనాలు తిరుగుతున్నాయి అని ఈ కలిపి రొద్దం బస్ లు మాత్రం రాలేదని విద్యార్థులు తెలిపారు. ఆ బస్ ల యొక్క డ్రైవర్లు,కండక్టర్ లు, చెప్పినట్లు గా ఆర్ టీ సీ అధికారులు వినీ బస్ లు ఆపేస్తున్నారు అని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వాహనాలు రావడము ఏంటి ఇవి రాక పోవడము ఏంటి అని ప్రయాణీకులు ఏద్దేవా చేస్తున్నారు. మరి ఇప్పటి కీ అయిన ఆర్ టీ సీ అదుకారులు స్పందించి కలిపి రొద్దం సర్వేసులు నడపాలని విద్యార్థులు కోరుతున్నారు.

నల్లూరులో ఘనంగా జరిగిన అంగన్‌వాడీ ఉత్సవాలు



రొద్దం, సెప్టెంబర్ 01 (సీమవార్త సాయంకాలం):



ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సంక్షేమ సేవలు, పౌష్టికాహారం ప్రాముఖ్యతపై ప్రతి తల్లికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా అంగన్‌వాడీ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని సీడీపీఓ ధనలక్ష్మి తెలిపారు. రొద్దం మండలం పెద్దమంతూరు సెక్టార్ పరిధిలోని నల్లూరు గ్రామ పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ ఉత్సవాలు, మేనేజ్మెంట్ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ ధనలక్ష్మి మాట్లాడుతూ పౌష్టికాహారం ప్రాముఖ్యత, మునగాకులోని అద్భుతమైన పోషక విలువలు, దాని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చిన్నారుల ఎదుగుదల, ఆరోగ్య సంరక్షణపై వివరంగా తెలియజేశారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు, పాలు, బాలామృతం తదితర సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోషక వస్తువులతో సెంటర్‌ను అలంకరించడంతో ఆకట్టుకుంది. గర్భవతులకు ఘనంగా శ్రీమంతాలు కూడా నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి ఐసీడీఎస్ సేవల సద్వినియోగంపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు పి.లక్ష్మి (నల్లూరు మొదటి కేంద్రం), జె.లక్ష్మిదేవి (నల్లూరు రెండో కేంద్రం), అంజినమ్మ (చోళేమర్రి మొదటి కేంద్రం), అనూష (కల్లుకుంట), సాయిలీల (పి.రొప్పాల), సునీత (పి.కొత్తపల్లి), కె.పద్మ (ఎల్.తిమ్మాపురం), నందిని (లక్షానిపల్లి), అనిత (గొబ్బరంపల్లి), భాగ్యమ్మ (కె.మరువపల్లి), లక్ష్మీదేవి (కలిపి మొదటి కేంద్రం), వరలక్ష్మి (శేషాపురం రెండో కేంద్రం), గంగరత్న (చిన్నమంతూరు మొదటి), ఓబులమ్మ (చిన్నమంతూరు రెండో), లిఖిత (చెరుకూరు మొదటి), విమల (చెరుకూరు రెండో), లక్ష్మీదేవి (బొమ్మారెడ్డిపల్లి), త్రివేణి (చోళేమర్రి రెండో), నాగరత్న (శేషాపురం మొదటి), అరుణ (కలిపి రెండో), కె.స్వప్న (బూదిపల్లి) తో పాటు గర్భవతులు, తల్లిదండ్రులు, గ్రామ సభ్యులు, వీఓలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జియో పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో వినియోగదారులకు సౌకర్యాలు





మడకశిర అక్టోబర్ 1 సీమ వార్త సాయంకాలం పట్టణ సమీపంలోని కర్ణాటక రాష్ట్రం చంద్రబావి గ్రామంలో జియో పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో వినియోగదారులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని పెట్రోల్ బంక్ యజమాని డాక్టర్ శివప్రసాద్ తెలిపారు. ఎస్బిఐ మేనేజర్ ప్రకాష్ ఈ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి పెట్రోల్ కోసం వస్తూ ఉంటారని ఆ సమయంలో చిన్నపిల్లలకు పెద్దలకు శీతల పానీయాలు, బిస్కెట్లు, కాఫీ, తదితర వస్తువులను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు. చుట్టు ప్రక్కల సుధీర దూరం వరకు ఎలాంటి అంగళ్లు ఇతర హోటల్లో లేకపోవడంతో ఇలాంటి వాటిని ఏర్పాటు చేయడం వల్ల వినియోగదారులు కొంతవరకు ఉపశమనం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హెచ్ బి నరసయ్య గౌడ్, వైకాపా ఒక్కలిగా రాష్ట్ర కన్వీనర్ జీ రంగయ్య గౌడ్, ప్రముఖ డాక్టర్ ఆద్య హాస్పిటల్ యజమానురాలు నాగవేణి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గోరంట్లలో కొత్తగా ప్రారంభించిన..... అరుణ్ బేకరీ సీజ్.

అనుమతులు లేకుండా ఆక్రమంగా వ్యాపారులు చేస్తున్నారంటూ పంచాయతీ అధికారులు సీజ్.

అనుమతులు తీసుకోండి అన్న ఉద్యోగిపై... బెదిరించిన ఓ పోలీసు ఉద్యోగి.





గోరంట్ల అక్టోబర్ 1 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల పట్టణంలోని కరూర్ వైశ్య బ్యాంకు పక్కన నూతనంగా ప్రారంభించిన అరుణ్ బేకరీ మరియు స్వీట్స్ దుకాణాన్ని గోరంట్ల మేజర్ పంచాయతీ అధికారులు సీజ్ చేశారు.ఎలాంటి అనుమతులు లేకుండా కనీసం దరఖాస్తు కూడా చేసుకోకుండా బేకరీ వ్యాపారం ప్రారంభించారని కొందరి ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకునే ఇందులో భాగంగా గురువారం బేకరీ ని సీజ్ చేశారు. బేకరీ అనుమతులు విషయంలో పంచాయతీకి చెందిన అధికారులు ఇటీవల బేకరీ యజమాలను అనుమతులు తీసుకోవాలని సూచించినప్పటికీ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఇతర ప్రాంతాలకు చెందిన ఒక పోలీస్ ఉద్యోగి ద్వారా పంచాయతీ అధికారికి బేకరీ నిర్వాహకులు ఫోన్ చేయించి బెదిరించారన్న సంఘటనపై ఆగ్రహించిన పంచాయితీ అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బేకరీ సీజ్ చేసిన సంఘటన చోటుచేసుకుంది.

వృద్ధుల జీవితాల్లో... జ్యోతి వెలిగించిన అరుణ జ్యోతి.

....శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో .. ఘనంగా వృద్ధుల దినోత్సవ వేడుకలు

....వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసిన ఆశ్రమ నిర్వహకురాలు అరుణ జ్యోతి

...అమృతమూర్తి అరుణ జ్యోతి కి వృద్ధులు కృతజ్ఞతలు





అమడగురు అక్టోబర్ 1 సీమ వార్త సాయంత్రం. ఆమడగూరు మండలంలోని గాజులపల్లి సమీపంలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో గురువారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆశ్రమం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. అనంతరం వృద్ధుల సమక్షంలో శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి వృద్ధుల సమక్షంలోనే కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. సందర్భంగా అమె మాట్లాడుతూ వయోవృద్ధులు సమాజానికి మార్గదర్శకులనీ, వారి అనుభవం , మార్గదర్శకత్వం, నేటి తరానికి ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. వారిని సంతోషకరంగా , ఆరోగ్యంగా ఉంచడమే శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం ప్రధాన ధ్యేయమని ఆమె తెలిపారు. అమృతమూర్తి అరుణ జ్యోతి కి వృద్ధులు కృతజ్ఞతలు: శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి వృద్ధుల పట్ల మాతృ హృదయంతో, ఆప్యాయత అనురాగాలను పంచుతూ, అనునిత్యం వృద్ధులు అవసరాలను తీరుస్తున్న అమృతమూర్తి అరుణ్ జ్యోతిని వృద్ధులు దీవించారు. వృద్ధాప్యంలో తమకు కొండంత అండగా నిలిచి, సొంత కుటుంబ సభ్యురాలిలా తమను ఆదరిస్తున్న అమృతమూర్తి అరుణ జ్యోతి కి వృద్ధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు పంపిణీ చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



మడకశిర అక్టోబర్ 1 సీమ వార్త సాయంకాలం అరుహులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు పంపిణీ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని సీనియర్ టిడిపి నాయకులు కరికెర రవి స్వామి తెలిపారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం కరికెర గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి అవ్వ తాతలకు తప్పనిసరిగా పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

న్యాయవాదులపై తేడాలను నిరసిస్తూ విధులు బహిష్కరణ

మడకశిర అక్టోబర్ 1 సీమ సాయంకాలం విజయవాడ లో న్యాయవాదుల పై పోలీసులు దౌర్జన్యం చేస్తూ, న్యాయవాదుల పై రౌడీ షీటర్ ఓపెన్ చేయడం , మహిళా న్యాయవాదుల పై జరిగిన ఘటన కు మద్దతుగా, కూటమి ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతూ పై ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోర్టు విధులను గురువారం న్యాయవాదులు బహిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అశ్వత్ నారాయణ, క్రిష్ణమూర్తి, గోపీనాథ్, త్రిలోక్,క్రిష్ణప్ప, గోవర్ధన్ రెడ్డి, ఉమేష్, రాయుడు, చంద్ర, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881